# పాడుబుద్ధి

సిగిరెట్ కొసదాకా కాలి వేళ్ళు చురుక్కుమనేదాకా - ఏదో ఆలోచిస్తూనే వున్నాను చివరిదమ్ము లాగేసి మేదమించి దిగాను

అదే సమయంలో కాలింగ్ బజర్ మ్రోగింది ఏదో సమయంలో ఎవరో ఒకరు నాతో మాట్లాడ్డానికి వస్తూనే వుంటారు నాకెంత ఒంటరిగా గడపాలని అనిపిస్తుంటుందో - అంతకంతగా ఎవరో ఒకరు వస్తుంటారు

తలుపు తీసాను

నీలయ్య

ఆఫీసులో అటెండర్ మా అందరికన్నా వయస్సులో పెద్దవాడు అతనే! రేపో మాపో రిటైరైపోతాడు వినయంగా నడుచుకుంటాడు చెప్పిన పని తప్పకుండా క్షణాల్లో చేస్తాడు ఎవర్ని పల్లెత్తి మాట్లాడని మనిషి

అయితే నీలయ్య ఎప్పుడూ నా దగ్గరికి ఈ సమయంలో రాలేదు


బాబూ! నమస్కారం! మీతో ఒక ముఖ్యమైన పనుండి వచ్చాను చెప్పమంటారా! అని సందేహంగా నా వంక చూసాడు


ఏమిటో చెప్పు! అన్నాను





కె.కె. రఘునందన




'ఏంలేదు బాబూ! నా కటుంబం సంగతి తమరికి తెలుసు నాకొచ్చే జీతంలోనే మిగిల్చే మాటటుంచి యిప్పుడు దినం గడవటమే కష్టంగా వుంది అందులో నేటి ధరవరలెలావున్నాయో తమరికి తెలీన్దికాదు అందుకని తమర్ని ఓ సహాయం అడగాలని వచ్చాను ' అని ఆపాడు

'ఆపావెందుకు నీలయ్యా! నా దగ్గర నీకు చనువేగా! చెప్పు నాకు చేతనైనాది చేస్తానుగా హామీ యిచ్చాకగాని నీలయ్య గొంతు పెగల్లేదు

'ఆ మాట చాలు బాబూ! నా మనసు సంతోషిస్తుంది నాకో కుర్రాడున్నాడు. పేరు హుస్సేన్. వాడు, పదిదాకా చదివి - నేను చదివిస్తాన చదవకుండా అభిమాన సంఘాలనీ, స్నేహితులనీ చెప్పి పోరంబోకులా తయారైనాడు వాడ్ని దారిలో పెట్టాలంటే వాడి కాళ్లమీద వాడ్ని నిలబెట్టాలన్నదే ఆశ. దయచేసి తమరు యింటికాడ వాడ్ని పెట్టుకుని పని పాట చెప్పి ఓదారిలోకితెస్తే నా మనస్సు కుదుటపడుతుంది. తమరెలాగైనా ఈ మేలు చేయాలి" అని ప్రాధేయంగా అడిగాడు

ఒక్కక్షణం నేనాలో చనలో పడ్డాను

ఒంటరిగా-ఇంకా ఏ పెళ్ళి పెటాకులులేని నాకు యింటికి మనిషి అవసరం ఎందుకో బోధపడకపోయినా నీలయ్య అభ్యర్ధన త్రోసిపుచ్చటానికి నా మనసు అంగీకరించలేదు

'నీలయ్యా! నాకిప్పుడు అంత అవసరం లేకపోయినా నిన్ను కాదనలేక మీ అబ్బాయిని పెట్టుకోడాన్కి నిశ్చయించుకున్నాను అయితే నా యింటికొచ్చిన మిత్రుల్ని, బంధువుల్ని ఆదరించడం కాపీ గట్రా పెట్టివ్వటంలాంటి పనులు చేయాలి అని పనులు సవివరంగా చెప్పాను వాడికేంబాబూ! కొండమీద కోతిని తెమ్మన్నా తెస్తాడు సత్తువున్నవాడే! వాడ్ని కసిరినా, కొట్టినా మొత్తానికి దార్లో పెట్టాల్సిన బాధ్యత మీది" అని చెప్పి కృతజ్ఞతగా చూసాడు

"అయితే ఎప్పుడు పంపమంటారు? అడిగాడు

'నీయిష్టం '

# పాడుబుద్ధి

రేపు మంచిది వుదయాన్నే పంపిస్తాను అని నాకు మరోసారి కృతజ్ఞత తెలిపి వెళ్ళిపోయాడు నీలయ్య

ఏదో మంచి పని చేయబోతున్నానన్న తృప్తి మిగిలిందాక్షణం

ఎన్నో ఖర్చులు అనవసరంగా చేస్తున్నాం నాకు పనివాడి అవసరం లేకపోయినాసరే ఒకడ్ని ఆదుకోవటంవల్ల నష్టమేమి లేదనిపించింది నా దృష్టికి

* * * *

ఉదయంలేచి కాఫీ త్రాగుతూ పేపరు చూస్తుంటే కాలింగ్‌బెల్ మ్రోగింది

తలుపు తెరిచాను

ఎదురుగా పద్దెనిమిదేళ్ళ కుర్రాడు

ఎవరన్నట్టు కనుబొమ్మలు ముడిచి చూసాను.

నేను నీలయ్య కొడుకుని నా పేరు హుస్సేన్ నాన్న పంపారు! అని లోపలికి అడుగుపెట్టాడు

పొడవుగా సన్నగా రివటలా వున్నాడు ఉంగరాల జుత్తు పొందికలేక చిందర వందరగా నుదుటి మీద పడి వుంది

నలుపైనా కళగానే వుంది ముఖం

నీలయ్య పోలికలు కొట్టొచ్చినట్టు ద్యోతకం అయినాయి అయితే నీలయ్యలాంటి తత్వమో కాదో తెల్సుకోవాల్సివుంది

రోజూ వుదయాన్నే పాలబూత్‌కి వెళ్ళి పాలు తేవాలి తొమ్మిది గంటలకి హోటల్‌కెళ్ళి క్యారేజి తేవాలి నా స్నేహితులెవరైనావస్తే వార్కి కావలసినవి చూడాలి అద్దె పుస్తకాల షాపుకెళ్ళి పత్రికలు తేవాలి ఏ పనిలోనూ అవకతవకలు జరగకుండా చూసుకోవాలి" మొత్తం పనుల్ని ఏకరువు పెట్టాను,

అన్నింటికీ బుర్రూపాడు వాడు

ఆ రోజు నుంచి హుస్సేన్ చేదోడు వాదోడుగా వుండసాగాడు

కొద్దికాలం గడిచింది

ఒకరోజు హుస్సేన్ చిరుగు బట్టలు వేసుకొచ్చాడు జాలి వేసింది

'హుస్సేన్! అలా చిరుగు బట్టలు వేసుకొని రాకపోతే బట్టలు కుట్టించుకుంటానని అడగచ్చుగా!' అన్నాను వాడి అవతారం చూసి

మొహమాటపడ్డాడు వాడు

"నీకేం మొహమాటం అక్కర్లేదు! ఇదుగో ఈ వంద పట్టుకెళ్ళి బట్టలు కుట్టించుకో" అని యిచ్చాను

మర్నాడు క్రొత్త బట్టలు కట్టుకుని పనిలో కొచ్చాడు హుస్సేన్ నావలన ఒక మనిషి మారినందుకు సంతోషించటం నావంతయింది

'హుస్సేన్! ఈ రోజు మా ఫ్రెండు ఒకతను వస్తాడు. నువ్వు రాత్రి ఎనిమిదింటిదాకా వుండాలి ఈ ట్రైనుకే వస్తాడు వాడు" అన్నాను.

నా మిత్రుడు లీలారావు నుండి ఉదయమే వుత్తరం అందింది ఈరోజే వస్తున్నట్టు వ్రాసాడు

లీలారావు, నేను చాలా కాలంగా మిత్రులం. మేమిద్దరం భీమునిపట్నంలో సమితి ఆఫీసులో ఒక్కసారే జాయిన్ అయినాం తర్వాత వాడికి భాగ్యనగరం బధిలీ అయిపోయింది నాకేమో ప్రమోషన్‌మీద నెల్లిమర్ల సమితి ఆఫీసుకి బదిలీ అయింది

విడిపోయిన మేం మళ్లా ఇంతకాలానికి కలుసుకోబోవటంతో నా హృదయంలో సంతోష కేతనం ఎగర సాగింది

సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో వచ్చాడు లీలారావు

కౌగలింతలు-పలకరింపులు అయినాయి

'ఈ కుర్రాడెవరు ప్రశ్నించాడు లీలారావు

అంతా చెప్పుకొచ్చాను

'అయితే ఈ రాత్రి నాకేం కావాలో అన్నీ ఏర్పాటు చేయించు అన్నాడు నవ్వుతూ- నా కళ్ళలోకి సొజ్ఞ చేస్తూ

లీలారావుకి మందు బాగా అలవాటు అది

మానమని ఎన్నిసార్లు పోరానో లెఖ్కలేదు అయినా వాడికదే సర్వస్వం అయిపోయింది భార్యనైనా వదులుకుంటా నంటాడేమో కాని మందు వదలనంటాడు హుస్సేన్‌చేత త్రిప్లెక్స్ రమ్ బాటిల్-చికెన్ జాయింట్స్ ఎగ్ మసాలా సోడాలు దమ్స్‌అప్‌లు వగైరాలు తెప్పించాను అవన్నీ వాడి కొక్కడికే అంటే చూసిన వారెవరైనా నివ్వెరపోతారు

నేను మందు వాసనకే ముక్కు మూసుకొనే రకం కనుకే తీలారావు నన్ను ఎగతాళి చేస్తుంటాడు మందు కొట్టని నువ్వూ ఓ మనిషివాని

అయినా నవ్వేసి మౌనం వహిస్తాను

సార్! యిప్పటికే ఆలస్యం అయిపోయింది వెళ్లొస్తాసార్! చెప్పి హుస్సేన్ కదిలాడు

వాడు వెళ్లిన ఒక అయిదు నిముషాలకి మేం మేడ దిగాం

అలా మీ ఊరు చూపించకూడదూ! తీలారావు కోరాడు

మీ హైదరాబాదంత సిటీ కాదుకదా! ఏం చూపించమంటావు! చంపావతి ఏరు తప్ప' అని బట్టలు వేసుకున్నాను

ఇంకా ఏడే అయిందికదా! అలా ఏటి ఒడ్డుకి వెళ్లి వచ్చాక అన్నీ తాగేస్తాను అని తీలారావు ట్రిమ్‌గా తయారైనాడు

అరె నా క్రొత్త చెప్పులు యిందాకే యిక్కడ విడిచానే అయ్యో మొన్ననే అబీడ్స్‌లో కొన్నాను వంద రూపాయలు నిష్కారణంగా పోయినట్లే అని బాదగా నిట్టూర్చాడు తీలారావు

బాగా వెతికినా ప్రయోజనం లేకపోయింది

మనం యిద్దరం కాకుండా మరో వ్యక్తి ఎవరొచ్చారబ్బా ఆ అయిదు నిమిషాలక్రితం యిక్కడ్నించి మా హుస్సేనే బయటకు వెళ్లాడు గ్యారంటీగా వాడిపనే యిది వాళ్ల-నాన్నేమో నీకు ఈ పోరంబోకుగాడ్ని తగిలించాడు ఇంతకాలం నమ్మకంగా వున్నాడుఇప్పుడేమో అవకాశం వచ్చింది గనుక నా చెప్పులు కొట్టేసాడు దొంగ రాస్కెల్! అయినా ఈ రోజుల్లో ఎవర్ని లక్ష్యపెట్టకూడదురా! తిన్నయింటివాసాలు లెఖ్కపెట్టే మనుషులు వీళ్లు హుస్సేన్‌ని పనిమానిపించెయ్యి వెదవ వాడెలాగూ తీయలేదనే అంటాడు నమ్మకు ద్రోహి వెదవ తీలారావు చెప్పులు పోయాయన్న బాదతో చెడామడా తిట్టసాగాడు

తీలారావు మాటల్లో వాస్తవమే కనిపించింది నాకు

కారణం నీలయ్య మొదట చెప్పిన ప్రకారం హుస్సేన్ పోరంబోకు ఎందుకూ పనికిరాని వెధవ గాలికి తిరిగేవాడు వాడికి ఎటువంటి బుద్ధులైనా అబ్బివుంటాయి

అటువంటివాడు నన్ను నమ్మించటానికే ఇ ఇంతకాలం నెమ్మదిగా వున్నాడు అప్పుడు అవకాశంచూసి నా మిత్రుడికే ఎసరుపెట్టాడు

నా నిలువెల్లా హుస్సేన్‌పట్ల ద్వేషం ఏర్పడింది రేపెలాగైనా నీలయ్యని పిలిచి చెప్పి వీడ్ని పంపేయ్యాలి అలా పంపకపోతే యింకా ముందు ముందు ఎన్ని పాడుపనులు చేస్తాడో??

తీలారావుకి జరిగినది-నాకు అవమానంగా భావించాను

తలుపు తెరుచుకున్న చప్పుడైంది

ఇద్దరం అటువైపు చూసాం

హుస్సేన్!

వాడి చేతిలో తీలారావు చెప్పులు

విస్మయంగా చూస్తున్నాం


నేను మీతో చెప్పి వెళ్లిపోదామనుకుని గుమ్మం బయట అడుగుపెట్టానో లేదో- ఓ కుక్క క్రొత్త చెప్పులు నోట కరుచుకుపోవటం చూసాను వెంటనే పరిగెట్టాను ఒక చెప్పు కాలువలో పడేసింది మరోటి మరికొంచెం దూరంలో పడేసింది చెప్పులు తెంపేస్తే బాగుచేయించుకొచ్చాను' అని చేతిలో చెప్పులు క్రిందపెట్టాడు

నేను, తీలారావు హుస్సేన్‌వైపు చూస్తుండిపోయాం

చెప్పులు పోయేసరికి ఒకప్పుడు పోరంబోకులా తిరిగిన హుస్సేన్‌ది పాడుబుద్ధి అనుకున్నాను

కానీ-తీలారావు మాటల్తో నెల క్రితం నుండి నమ్మకంగా పని చేస్తున్న హుస్సేన్‌ని-క్షణాల్లో అనుమానించిన నాది పాడుబుద్ధి కాదూ!! □


# వాయువు ప్రకోపించిందా?
# గేస్ట్రోజెన్
## వెంటనే ఉపశమనం ఇస్తుంది



Manufactured by
MANGALAM PHARMACEUTICALS & LABORATORIES
Coimbatore 641 011
Mfg Lic No 123

మీరు ఏటి పేటితోనైనా అవస్థపడుతున్నారా?
• హైపర్ ఏసిడిటీ • అజీర్తి వాయు ప్రకోపము • తేన్పులు • మలబద్ధకము • ఆకలి లేకపోవడం • ఒక్కొక్కప్పుడు కడుపు పుబ్బటం • మత్తుగా వుండటం • అలసట • ఆయాసం • బద్ధకం • అందోళన • భోజనం చెయ్యగానే కడుపులో మంట • వెంట వెంటనే మల విసర్జన చెయ్యాలని అనిపించడం • మలంలో శ్లేష్మం • వాంతులు • వికారం • రుచిలేక పోవడం • ఉక్కిరి బిక్కిరి అయినట్టు అనిపించడం • పక్కలనా, కీళ్ళలోనూ బాగా నొప్పి • కడుపు క్రింది భాగంలో బరువుగా ఉండటం • కడుపు వాచడం • అసహాయతగా అనిపించడం • రక్తం లేక పాలిపోవడం • శ్లేష్మం వల్ల గుండెలో పట్టడం • దగ్గు • శారీకంగా అలసిపోవడం మొదలైనవి. "గేస్ట్రోజెన్" యీ బాధలన్నింటికి చికిత్స చేస్తుంది. ఇది చురుకుగా పనిచేసే 'ఆయుర్వేదపు' మందు. ఇది పౌడర్, కాప్స్యూల్ యీ రెంటిలోనూ దొరుకుతుంది.

గేస్ట్రోజెన్
మందుల దుకాణాలు అన్నిట్లోనూ దొరుకుతుంది.

స్టాకిస్టులు మరియు డిస్ట్రిబ్యూటర్లు:
హైదరాబాద్: మెస్సర్స్ జ్యోతి మెడికల్ హాల్, నెం.28, మహాత్మాగాంధిరోడ్, సికిందరాబాదు3 ఫోన్: 74293. మెసర్స్ ప్రకాష్ మెడికల్ హాల్ ఇజామియా బజార్, హైదరాబాదు. మెసర్స్‌జై దుర్గా మెడికల్ హాల్, మంగల్‌హాట్, హైదరాబాద్. మెసర్స్ సన్‌దీప్ మెడికల్ స్టోర్సు, హైదరాబాదు. విజయవాడ: మెసర్స్ రీయల్ కెమిస్ట్స్, టవున్. పార్కు రోడ్, విజయవాడ—1. ఫోన్: 73220. మెసర్స్ శ్రీ తిరుమల మెడికల్ స్టోర్స్, మెయిన్ రోడ్, మండపేట. విశాఖపట్నం: మెసర్స్ రీయల్ కెమిస్ట్స్, నెం. 1. టన్‌పార్కురోడ్, విజయవాడ—1. ఫోన్: 73220. హిందుపురం: మెసర్స్ శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్, 7, శ్రీ రామా బిల్డింగ్స్, హిందుపురం, ఆం. ప్ర. ఫోన్. 548. మెసర్ వెంకటేశ్వర ఏజెన్సీస్, 13, బి. వి. కె. అయ్యంగార్ రోడ్, బెంగుళూరు—560 053, ఫోన్: 74207 మెసర్స్ విజయా మెడికల్ ఏజెన్సీస్, హిందుపురం. మెసర్స్ ప్రకాష్ మెడికల్ ఏజెన్సీస్, కర్నూలు.